చురకలు
19వ వసంతంలోకి
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 27 ఏప్రిల్ 2025
పేజీలు : 8

# సన్న వడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం

◆ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26 :** జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమశాతం తో విక్రయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 18 రైస్ మిల్లులు సన్న వడ్లు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. సరైన ప్రమాణాలతో సన్నవడ్లు విక్రయించి రైతులు ప్రభుత్వమిచ్చే బోనస్ పొందాలని సూచించారు.

### బిఆర్ఎస్ లేకుంటే తెలంగాణ లేదు...

# తెలంగాణ లేకుంటే అభివృద్ధి లేదు..

- ◆ **వలసలు, కరవు, ఆత్మహత్యల నుండి విముక్తి కల్పించింది బిఆర్ఎస్**
- ◆ **పోలీసులు తప్పుదోవ పట్టిస్తారు.. సభకు రావాలి కేసీఆర్ ప్రసంగం వినాలి**
- ◆ **మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**
- ◆ **ఎల్కతుర్తిలో బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 26 :** బి ఆర్ ఎస్ పార్టీ లేకుంటే.. తెలంగాణ వచ్చేది కాదని, తెలంగాణా రాష్ట్రం లేకుంటే.. అభివృద్ధి సాధ్యం అయ్యేది కాదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గం, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను అయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు సుహాసిని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆత్మగౌరవ బావుటా ఎగరేసి రాష్ట్రం సాధించి అభివృద్ధి పథంలో నడిపింది కేసీఆర్ అని, సమైక్య రాష్ట్రంలో ప్రజలు వలసలు, కరవు, ఆత్మహత్యలతో సతమతమయ్యారని, కానీ తెలంగాణ ఆవిర్భావం తర్వాత వాటన్నింటిని కేసీఆర్ తన పాలనలో దూరం చేసారని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లోనుండి పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ అని, నిజమైన రైతు రాజ్యం అంటే.. బి ఆర్ ఎస్ పాలన అని, దేశంలోనే మొట్టమొదటి సారి నగదు బదిలీ పథకం అమలు చేసింది కేసీఆర్ అని, దీన్ని చూసే.. పి ఎం కిసాన్ యోజనతో పాటు అనేక పథకాలు ప్రారంభమయ్యాయని అన్నారు. రైతులకు నీటి తీరువా, కరెంట్ బిల్లులు లేకుండా కేసీఆర్ చేసారని, చెరువులు, కాలువలు, ప్రాజెక్టుల కింద ఉచిత సాగునీరు అందించి రైతులకు అద్భుత పాలన కేసీఆర్ అందించారని అయన ప్రశంసించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి కొత్త ప్రాజెక్టులు కట్టమని ధాన్యం ఉత్పత్తి విషయంలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపామని అయన అన్నారు. ఉద్యమ పార్టీగా ఉన్నా.. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా... బి ఆర్ ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే.. అని, ప్రతిపక్షంలో ఉన్నా.. కాంగ్రెస్ మెదలు వచ్చి ప్రజల పక్షాన నిలిచిందని హరీష్ రావు స్పష్టం చేసారు. ప్రజల ఆకాంక్షల కోసం బి ఆర్ ఎస్

2లో

### సోషల్ మీడియా

# పోస్టులపై పోలీసుల ప్రత్యేక నిఘా

- ◆ **వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**
- ◆ **జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసు కోకుండా ఆ పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడు తూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని, సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగు తుందన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు

2లో

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

◆ **జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 24 :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్ జగిత్యాల అర్బన్, రూరల్ మండలంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చు కోవాలన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు,భూ హక్కు దారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెంద కుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్గా మ్యూటేషన్ జరుగుతుం దన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుం దన్నారు. భూ భారతి లో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుం దని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల సంక్షేమానికి

# ప్రభుత్వం కృషి చేస్తుంది



◆ **జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని చల్గల్ గ్రామంలో డిఎంఎఫ్టి నిధులు రూ. 4లక్షలతో నిర్మించిన గౌడ సంఘ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడన్నలకు రక్షణగా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీని చేపట్టారని, రక్షణాగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడాలని

2లో

## మంత్రులను కలిసిన మహ్మద్ షాకీర్ సిద్ధికి






**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ఏప్రిల్ 26 :** రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్ధికి శనివారం హైదారాబాద్ లోని మంత్రుల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## సోషల్ మీడియా పోస్టులపై పోలీసుల ప్రత్యేక నిఘా

**మొదటి పేజీ తరువాయి...** పెడుతున్నారని, అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించవచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానలు , సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతియుత జీవనం గడిపేలాచూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**మొదటి పేజీ తరువాయి...** సూచించారు. విద్య, వైద్యం, వ్యాపారానికి జగిత్యాలను కేంద్రంగా చేస్తామని, రూ.18కోట్లతో జగిత్యాల తిప్పన్నపేట బ్లాక్టాప్ రోడ్డు మంజూరైందన్నారు. అనంతరం 45 మంది కల్లుగీత కార్మికులకు 100 శాతం సబ్సిడితో కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత, సీఐ సర్వేశ్వరరావు, ఎస్ఐ రాజేందర్, ఏఈ రాజమల్లయ్య, మాజీ ఏఎంసి చైర్మన్లు దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి ఎల్లారెడ్డి, నాయకులు మల్లేశం, బాల ముకుందం.నారాయణ రెడ్డి, రాములు, గంగారెడ్డి, శ్రీనివాస్, పోచమల్లు, వెంకటేష్, మహేష్, రంజిత్, వినోద్, రాజేష్, శరతారావు, మహేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ తనయుడి వివాహా వేడుకకు హాజరైన గులాం అహ్మద్





**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ఏప్రిల్ 26 :** మహారాష్ట్ర ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఔరంగాబాద్ మాజీ పార్లమెంటు సభ్యుడు సయ్యద్ ఇంతియాజ్ జలీల్ తనయుడు బిలాల్ జలీల్ వివాహా రిసెప్షన్ ఔరంగాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ వేడుకకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులామ్ అహ్మద్ హుస్సేన్ హాజరై వరుడికి ఆశీస్సులు అందజేశారు మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ లేకుంటే తెలంగాణ లేదు...తెలంగాణ లేకుంటే అభివృద్ధి లేదు..

**మొదటి పేజీ తరువాయి...** పనిచేస్తుందని, ఏ కష్టం వచ్చినా ప్రజలు బి ఆర్ ఎస్ వైపు చూస్తారని, కేసీఆర్ మళ్ళీ రావాలని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అయన అన్నారు.

**కాంగ్రెస్ మాయ మాటలు**

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయకపోగా.. ఉన్న పథకాలు కూడా ఇవ్వలేని దుస్థితి ఉందని హరీష్ రావు మండిపడ్డారు. ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ప్రభుత్వం చెల్లించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వంలో మంత్రులు మనిషికొక మాట మాట్లాడుతున్నారని, బి ఆర్ ఎస్ హయాంలో ఆదాయం పెంచితే... సి ఎం రేవంత్ రెడ్డి పాలనలో ఏటా 13 శాతం ఆదాయం తగ్గుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి అని చేతల్లో ఫెయిల్ అని, నిండు అసెంబ్లీలో రైతు బంధు ఇస్తానని రేవంత్ మోసం చేసారని, అలాగే.. దేవుళ్ళ సాక్షిగా హామీలు అమలు చేస్తాను అని చెప్పి అమలు చేయకుండా దేవుళ్లను కూడా మోసం చేసారని అయన ఎద్దేవా చేసారు. కృష్ణా జలాల్లో నీటి వాటా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేక రైతులకు నష్టం చేసిందని హరీష్ రావు విమర్శించారు. తమ హయాంలో 30 శాతం నీటిని ఉపయోగించుకున్నామని, ప్రస్తుతం నీటిని ఎలా వాడుకోవాలో తెలియక రైతుల పంటలు ఎండబెట్టింది కాంగ్రెస్ ప్రభత్వం అని, నెట్టెంపాడు.. కల్వకుర్తి ప్రాజెక్టుల కింద రైతుల పంటలు ఎండిపోయేందుకు కాంగ్రెస్ కారణ మైందన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని, సాగునీరు రాలేదని, దేవాదుల మోటార్లు పనిచేయక లక్షలాది ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులు నష్టపోయారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రాజెక్టులకు నిర్వహణ నిధులు ఇవ్వక పంటలు ఎండబెట్టారని, కాంగ్రెస్ నేతలకు పాలనపై అవగాహన లేదని అయన విస్మయం వ్యక్తం చేసారు. ఖమ్మం నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో చెరువులు నింపక, రిజర్వాయర్లు నింపక పంటలు ఎండిపోయే స్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు.

**రజతోత్సవ సభ విజయవంతం చేయండి**

బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, బి ఆర్ ఎస్ నేత బాలమల్లు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నేతలు సభ వద్ద అద్భుత ఏర్పాట్లు చేసారని మాజీ మంత్రి హరీష్ రావు అభినందించారు. వరంగల్ ప్రజలు విజ్ఞులు అని, నాడు ఆచార్య జయశంకర్ బి ఆర్ ఎస్ కు, కేసీఆర్ కు వెన్ను దన్నుగా నిలబడి మద్దతు ఇచ్చారని గుర్తు చేసారు. గతంలో వరంగల్లో మహా గర్జన సభను 25 లక్షల మంది తో నిర్వహించిన ఘనత బి ఆర్ ఎస్ దని, పెద్ద పెద్ద సభలు జరిపిన చరిత్ర తమదని, వరంగల్ జిల్లా భారీ సభలకు వేదిక అని అయన అన్నారు.ఇప్పుడు కూడా కేసీఆర్ వరంగల్‌లోనే నిర్వహించాలని నిర్ణయించారని, రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు సిద్ధమయ్యారని అయన అన్నారు. కొందరు పాదయాత్రల ద్వారా, మరికొందరు ఎడ్ల బండ్ల ద్వారా, ఇంకొందరు సైకిళ్ళు ద్వారా సభకు ఉత్సాహంగా వస్తున్నారని తెలిపారు. సొంత వాహనాలతో లక్షలాది మంది వస్తున్నారని, కేసీఆర్ ను చూడాలి.. అయన ఏం మాట్లాడతారో వినాలి అనే ఉత్సాహం ఉందని అన్నారు. ఇది గులాబీ పండగ అని అయన అభివర్ణించారు. తమకు బండ్లు సరిపోవడం లేదని గ్రామస్తులు అంటున్నారని, తమకు ఒకటే బస్సు పెట్టారు.. సరిపోవడం లేదని చెప్తున్నారని, దీన్ని బట్టి చుస్తే.. వారి ఉత్సాహం అర్థం చేసుకోవచ్చని అన్నారు. అంచనాలకు మించి జనం వస్తున్నారని, పార్టీ తరపున కాకుండా స్వచ్ఛంద జనమే ఎక్కువ అని అయన తెలిపారు. కేసీఆర్ సభ నేపథ్యంలో కాంగ్రెస్ లో కూడా టెన్షన్ నెలకొందని, మళ్ళీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని, ప్రజల ఆకాంక్షలు నిజం చేస్తామని అన్నారు. తెలంగాణ వాదులు, ఉద్యమ ప్రజలు రైతులు రేపటి సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.

**ట్రాఫిక్ జామ్ కుట్రలు ఛేదించాలి.. సభకు రావాలి... కేసీఆర్ ప్రసంగం వినాలి**

కేసీఆర్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రాకుండా కావాలని పోలీసులు ట్రాఫిక్ జామ్, సభ నిండిపోయిందని, వాహనాలు వెళ్లడం లేదంటూ ప్రచారం చేసి కుట్రలు చేస్తారని వీటిని పట్టించుకోవద్దని హరీష్ రావు అన్నారు. కార్యకర్తలు స్వీయ క్రమశిక్షణ పాటించాలని, వాహనాలు ఓవర్ టేక్ చేసి ప్రయత్నం, వాహనాలు అడ్డం పెట్టె ప్రయత్నాలు చేయొద్దని, కార్యకర్తలే ట్రాఫిక్ పోలీసులుగా డ్యూటీ చేయాలని అన్నారు. ప్రజలు వ్యాపారులు తరలిరావాలని, ఆశీర్వదించాలని, ఈ రజతోత్సవ సభ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచే సభ, ప్రజల కోసం జరిపే సభ అని అన్నారు. ప్రపంచం తలకిందునా సభకు రావాల్సిందే.. కేసీఆర్ ప్రసంగం వినాల్సిందే.. మళ్ళీ కేసీఆర్ సి ఎం కావాలి అని ప్రతిజ్ఞ చేసి వెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సతీశ్ కుమార్ అడ్డాలో.. భారీ గులాబీ బల ప్రదర్శన

**-దళపతి రాకకోసం గులాబీ దండు ఎదురుచూపు**

**-నేడు ఎల్కతుర్తిలో బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 26 :** హుస్నాబాద్ నియోజక వర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం (ఏప్రిల్ 27) న భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభ జరగ నుంది. ఈ సభకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరుకానున్నారు. పార్టీ స్థాపించి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సభను నిర్వహిస్తున్నారు. ఐతే.. సభ ప్రాంగణం హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉండడం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.రాష్ట్రం నలుమూలాల నుండి జనం, గులాబీ దండు ఆదివారం ఎల్క తుర్తికి రానుంది. సభ కు సుమారు పది లక్షల మంది తరలివచ్చే అవకాశం ఉంది. సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఎల్కతుర్తి గులాబీ మయమైంది. ఎక్కడచూసినా. గులాబీ జెండాలు, హోర్డింగ్లు, ఫ్లెక్సిలు కనిపిస్తున్నాయి. అతి పెద్ద వేదికను ఏర్పాటు చేసారు. అలాగే జానపద కళాకారులు తమ ఆట పాటలతో జనాన్ని ఉర్రూతలూగించనున్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసారు.ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసారు. ప్రజలకోసం మజ్జిగ, వాటర్ బాటిళ్లు సిద్ధం చేసారు. ఇప్పటికే ఏర్పాట్లను కేటీఆర్, కవిత, హరీష్ రావు, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పరిశీలించారు. సభ ఏర్పాట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

**ఎమ్మెల్యే సతీషన్న ప్రస్థానం**

మాజీ ఎంపీ, గులాబీ దళపతి కేసీఆర్ ఆంతరంగికుడైన కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు తనయుడే.. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. కేసీఆర్.. కెప్టెన్ ను ఎంతగానో గౌరవిస్తారు. కెప్టెన్ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన సంగతి తెలిసిందే. కెప్టెన్, అయన కుమారుడు సతీష్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కేసీఆర్ విధేయులుగా ఉన్నారు. సర్పంచ్ గా, సింగిల్ విండో చైర్మన్ గా అయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. బి ఆర్ ఎస్ హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేసారు. తెలం గాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసారు.హుస్నాబాద్ నియోజకవర్గం నుండి 2014, 2018 లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. సుమారు 9 ఏళ్లకు పైగా ఎమ్మెల్యేగా పనిచేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంతోపాటు.. వెనుక బడిన ప్రాంతంగా పేరున్న హుస్నాబాద్ లో అనేక అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు అమలు చేసారు. ఈ ప్రాంత రైతుల కల్పతరువు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేసారు. 2023 లో ఓటమి చెందినప్పటికీ.. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ... ప్రజాసమస్య లపై పోరాటం చేస్తున్నారు. మంచి నాయకునిగా అయన పేరుతెచ్చు కున్నారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభ హుస్నాబాద్‌లో జరుగుతుండడంతో పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని హుస్నా బాద్,అక్కన్నపేట,కోహెడ,చిగురు మామిడి, సైదాపూర్,ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నుండి పెద్ద ఎత్తున జనం సభకు తరలివెళ్లనున్నారు. సుమారు 50 వేల మంది సభకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

**ఏర్పాట్ల కోసం 15 రోజులుగా..**

ఎల్కతుర్తిలో గత 15 రోజులుగా అడ్డా వేసిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సభ ఏర్పాట్లను చకచకా ముందుకు నడిపించారు. సుమారు 2500 ఎకరాల భూమిని రైతులతో చర్చించి బహిరంగ సభ నిర్వహణకు ఉపయోగించుకునేలా ఆయన కృషి చేసారు. రైతులతో మాట్లాడి నిరభ్యంతర పత్రాలు స్వీకరించారు. సుమారు 1500 ఎకరాల్లో సభ, మరో వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేయించారు. ఎల్కతుర్తి మండల నాయకులు శ్రీపతి రవీందర్, తంగెడ మహేందర్, తంగెడ నగేష్, పిట్టల మహేందర్, ఎల్తూరి స్వామి, శేషగిరి, శ్రీకాంత్ గౌడ్ (చిట్టిగౌడ్) తదితరులు సతీష్ కుమార్ వెంట ఉంటూ.. నిరంతరం పనులు ప్రర్యవేక్షిస్తూ.. సమన్వయం చేసారు.బి ఆర్ ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ ఎల్కతుర్తిలో జరుగుతుండడం, రాష్ట్రము నలుమూ లల నుండి జనం ఇక్కడికి వస్తుండడం స్థానిక శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపు తోంది. హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు వాలంటీర్లుగా సభలో సేవలందించనున్నారు.ప్రజలకుఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు సతీష్ కుమార్ వెల్లడించారు.

# దాడిలో మరణించిన కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల నివాళులు

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 26 :** పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో కాశ్మీర్ పహల్‌గావ్‌లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండి స్తున్నట్లు పేర్కొన్నారు.మతోన్మాదులు పర్యాటకులను కాల్చి చంపడం



హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంపై సంఘీ భావం ప్రకటించడం పట్ల భారతదేశం శాంతి యుత వాతావరణంలో ప్రజలను . కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతిచెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ ఫిషర్మేర్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అందె మారుతి బాపూజీ, ఇబ్రహీపట్నం యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నల్లూరి సాగర్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జాఫర్, బైండ్ల శ్రీకాంత్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్ గౌడ్,తోగిటి నాగరాజ్, మొగిలి రాజేందర్,కోరే రాజ్ కుమార్, చౌదరి తదిరితలు పాల్గొన్నారు.

# తుంగూర్ గ్రామంలో సరస్వతి పుత్రిక



**-ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 2,వ ర్యాంకు 994మార్కులు**

**-ఆడపిల్లల తల్లితండ్రులకు ఆదర్శం ప్రణతి తల్లితండ్రి**

**చురకలు విలేకరి. బీర్ పూర్ ఏప్రిల్ 26 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెం దిన బాలిక మంగళ వారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి లో రెండవ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. వివరాల్లోకి వెళితే తుంగూరు గ్రామానికి చెందిన కొల్లూరి ప్రభాకర్ జయ దంపతుల చిన్న కూతురు కొల్లూరి ప్రణతి కరీంనగర్ లోనీ ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్లో చదువుతుంది. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు 994 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిందని. ప్రణతి తల్లిదండ్రులు తెలియజేశారు. మారూముల గ్రామానికి చెందిన ప్రణతి ఉత్తమ ఫలితాలు సాధించడంతో గ్రామస్తులు అభినం దించారు. ప్రణతి తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తమ కూతురు చదువుల్లో ఎప్పుడూ ముందు వరుసలో ఉండేదని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని తెలిపారు. ప్రణతి మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో ఉన్నత చదువులు చదివి మంచి ఇంజనీర్ గా ఎదిగి ఉన్నత స్థాయిలో నిలబడాలన్నది తన లక్ష్యమని మంచి ఉద్యోగం సాధించి ఇంత గొప్పగా చదివించడానికి కష్టపడుతున్న తన తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా చూసు కుంటానని తాను ఒక ఆడపిల్లలా కాకుండా ఏది కావాలంటే అది కోరుకున్న చదువు చదవడానికి అనునిత్యం ప్రోత్సహిస్తూ తనకు అండదండగా నిలబడుతున్న తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా మంచిగా చూసుకుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇంతటి ర్యాంకు రెండవ ర్యాంకు రావడానికి నా యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమైందని ప్రణతి తెలిపింది.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కెసిఆర్ వైఖరి ప్రకటించాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్**

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 26 :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు గురించి కేసీఆర్ స్పష్టమైన వైఖరి తెలియజేయాలనీ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని టఫ్ కార్యాలయంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జవ్వాజి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు రాష్ట్రం కొరకు ఉద్యమంలో తమ విలువైన సమయాన్ని,



కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొట్లాడే సందర్భంలో అనేక కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు కొట్లాడినటు వంటి చరిత్ర తెలంగాణ ఉద్యమకారు లకు ఉందన్నారు.ఉద్యమకారులు టిఆర్ఎస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని ఉద్యమం ఉదృత్వం చేస్తున్నటువంటి సందర్భంలో ఈ కేసులు నమోదు కావడం జరిగింద న్నారు.తద్వారా తెలంగాణ ఉద్యమకా రుల ఆర్థిక స్థితిగతులపై సామాజిక జీవితాలపై ప్రభావం పడిందని,గత ఏడు సంవత్సరాలుగా రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని శంకర్ వివరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశం పొందుపరచాలని కోరామని, కానీ టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు తమ యొక్క వైఖరి తెలుపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే సభలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని గమనించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కేసీఆర్ వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా పక్షానశంకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు తన్వీర్ సత్యం రావు,వైస్ చైర్మన్ రాగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ కొంద్ర ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సీక్రెటరీ అరుముల్ల ఉమేందర్ పరకాల వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 26 :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైనటువంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్



అజీమ్, ఉపాధ్యక్షులు జంగా విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు షేక్ రఫీ ఉల్లా, పానిగంటి మహేందర్, బొసెట్టి హరీష్,యం.డి సోహెల్ ,ఎం.డి హైమద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీనివాస హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆవుట్ల లక్ష్మణ్, మెట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యామరాజయ్య తదితరులు పాల్గొన్నారు

## డబ్బా ప్రభుత్వ పాఠశాల ముందస్తు బడి బాట



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఏప్రిల్ 26 :** ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడి బాట 2025-26 అడ్మిషన్స్ కొరకు నిర్వహించారు. కార్యక్రమం లో భాగం గా 1 వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుందని ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి నర్సరీ, ఎల్. కే. జీ. యూ. కే. జీ ప్రవేశ పెడుతున్నదని, అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఉచితంగా బుక్స్, యూనిఫామ్ లు మధ్యాహ్నం భోజనం, రాగి జావా అన్ని లభిస్తాయని డబ్బా గ్రామస్తులు ఈ అవకాశం వినియోగించు కొని, మన ఊరి బడిని కాపాడుకోవాలని 2025-26సంవత్సరం ప్రవేశంల కొరకు ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి లింగంపల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, అల్లాడి హరి ప్రసాద్, ఆడెపు నరేష్, బొల్లు శంకర్, అంగన్వాడీ టీచర్ శ్రీమతి గంగామణి పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన కోమిరెడ్డి కరం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 26 :** మెట్ పల్లి మన తెలంగాణ విలేకరి మాసుల ప్రవీణ్ నాన్న ... గురువారం రాత్రి మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను బండ లింగాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం , ఆజాద్ విజయ్ లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటానికి నివాళులు అర్పించారు.మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో కొమిరెడ్డికరంచంద్ కొమిరెడ్డి విజయ ఆజాద్ వారితో పాటు సురభి అశోక్ బండ లింగాపూర్ మాజీ సర్పంచ్ జంగస్వామి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న ఇంటలిజెన్స్ అధికారి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 26 :** పట్టణంలోని వెంకట ఆలేఖ్య నర్సింగ్ హెూమ్‌లో చికిత్స పొందుతున్న రాధ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఒ పాజిటివ్ రక్తం అవసరం అని ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పోలీస్ ఇంటలిజెన్స్ లో విధులు నిర్వహిస్తున్న కోయల్కర్ రమేష్ ని సంప్రదించగా రమేష్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.రమేష్ అన్నా గత 2 నెలల నుండి ఎక్కడ కనిపిస్తే అక్కడ అత్యవసర సమయంలో ఎవరికైనా ఒ పాజిటివ్ అవసరం ఉంటే ఫోన్ చెయ్యి మని అంటూ ఉండేవాడు. ఈరోజు అత్యవసర సమయంలో ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తదానం చేశారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న కోయల్కర్ రమేష్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ , యువజన సంఘాల సభ్యులు,పేషెంట్ బంధువులు,స్నేహితులు అభినందించారు.

# అందరికోసం న్యాయ విజ్ఞాన సదస్సులు

**-సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 26 :** సమాజం లోని అన్నీ వర్గాల ప్రజలకు న్యాయ విజ్ఞానం అందించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నాం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకి ఆయన ముఖ్య అతిథి గా హాజరు ఐయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయరంగానికి సంబంధించిన జడ్జీలు, న్యాయవాదులు, పోలిసులు కూడా నిత్య విద్యార్థులే నని, ప్రతి ఒక్కరూ సబ్జెక్ట్ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నరసయ్య, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, దయ్యా రాజారాం లు వివిధ సామాజిక అంశాలు, చట్టాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ , లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, దయాకర్ వర్మ, శేఖర్, నర్సయ్య, గోపి, వెంకటేష్, రాజేశ్వర్ గౌడ్ మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఇటీవల వెలువడ్డ ఇంటర్మీడియట్ ఫలితల్లో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్ సాధించిన ప్రముఖ న్యాయవాది మ్యాన నరహరి కూతురు మ్యాన ప్రహర్షిక మరియు తెలంగాణ మైనారిటీ హైస్కూల్ లో చదువుతూ మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థుల్ని సీనియర్ సివిల్ జడ్జి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.








# నష్టపరిహారం అందేనా...?



**-నిబంధనల మేరకే పంట నష్టపరిహారం**
**-ఆచూకి లేని పంట బీమా పథకాలు**
**-నష్టపరిహారం కోసం అన్నదాతల ఎదురుచూపులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (26) :** ప్రతీ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలతో వేలాది ఎకరాల్లో పంట లు దెబ్బతింటున్నా ప్రభుత్వం పరిహారం చెల్లించక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల జిల్లాలో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో అకాల వర్షం, వడగళ్లు కురవడంతో పలుపంటలు దెబ్బ తిన్నాయి. ప్రధానంగా మామిడి, వరి,మొక్కజొన్న, నువ్వు పంటలకు అపార నష్టం వాటిల్లింది. వేసవిలో కురిసిన అకాల వర్షాలు, వడగళు ,,ఈదురు గాలులు అన్నదాతలను అతలాకుతలం చేశాయి.ఈదురు గాలుల ధాటికి మామిడికాయలు నేలరాలగా వడ్లు తడిచి ముద్దయ్యాయి. ఎకరానికి రూ.40 వేల నుంచి 50వేల రూపాయలు పెట్టు బడి పెట్టామని, కోత సమయానికి గాలి, అకాల వర్షం వచ్చి నష్టం కలిగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నష్టపోయిన పంట ల వివరాలు...**

ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ, యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేముల కుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపూర్, కేశాపుర్, కోజన్ కోత్తుర్,వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం గ్రామలలో వరి 3 వేల ఎకరాలలో ,నువ్వు 5 వందల ఎకరాల లో,సజ్జ 4 వందల ఎకారలలో, మామిడి 4 వందల ఎకరాలలో పంట నష్టం జరగగా సంబదిత వ్యవసాయ శాఖ తదితరశాఖల అధికారులు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.

**పత్తాలేని బీమా పథకాలు.....**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో పలు బీమాపథకాలు అమలు చేసేవి. ఇందులో పంట బీమాపథకం (ఫసల్ బీమా యోజన), వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాలు ఉన్నాయి. ఈపథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంతఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుండగా, మరికొంత రైతులు చెల్లించాల్సి ఉండేది.అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి రాష్ట్రం వాటా చెల్లించకపోవడంతో ఫసల్ బీమా యోజన పథకం అమలు కావడం లేదని సంబంధిత వర్గాలు అంటున్నాయి.అధిక ఉష్ణోగ్రతలు, వడగళ్లు, ఈదురు గాలుల వంటి వాతావరణ మార్పులతో మామిడి, మిరప, పత్తి పంటలు నష్టపోతే ఆయా పంటలకు పరిహారం అందించేలా ప్రభుత్వం వాతావరణ బీమా పథకం ప్రవేశపెట్టింది. ఈపథకంలో రైతులు చేరినా నష్టం జరిగిన సందర్భాల్లో వివిధ నిబంధనలను సాకుగా చూపి ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం ఇచ్చేందుకు ఆసక్తి కనబరచలేదని రైతులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం జరిగితే వాతావరణ కేంద్రంనుంచి సరియైన సమాచారం వెళ్లకపోవడంతో ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం ఇచ్చేందుకు నిరాకరించాయి. దీంతో ఈ పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసింది.

**నిబంధనాల మేరకే పరిహారం ...**

పంట నష్టపోయిన వాటిని సర్వే చెయ్యలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అదేశాలతో వ్యవసాయ శాఖ సిబ్బంది. ఈదురు గాలులు, వడగళ్ల వర్షంతో చేతికొచ్చిన పంట నష్టపోయిన వాటిని క్షేత్ర స్థాయిలో నిబంధనల ప్రకారం 33 శాతం నష్టం జరిగిన వాటిని పరిశీలన చేసెందుకు ఉత్తర్వులు జారీ కావడంతో అధికారులు గత నాలుగు రోజులుగా సర్వే నిర్వహిస్తున్నారు.చాలా చోట్ల కోతదశలో ఉన్న పంటలను జాబితాలోకి ఎక్కించ లేదు. నష్టం లెక్కలోకి తీసుకోవాలని రైతులు విన్నవించినా అధికారులు పట్టించుకోలేదు.నిర్ణీత శాతంలోపు జరిగిన పంటనష్టాన్ని వ్యవసాయశాఖ అధికారులు నష్టం అంచన వేయటం లేదు.

**పరామర్శలకే పరిమితమైన ప్రజాప్రతినిధులు...**

ఈదురు గాలులు, అకాల వర్షం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ఇటీవల పలువురు ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పల్లెల్లో పర్యటించి రైతులకు భరోసా అందించారు. కొద్ది రోజుల క్రితం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూర్ గ్రామంలో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. ఇటీవల కలెక్టర్ సత్యప్రసాద్ సైతం ఇబ్రహింపట్నం మండలంలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీ లించారు. ఇబ్రహీంపట్నం మండలం లోని ఎర్దండి, ములరాంపుర్ తదితర గ్రామల్లో ఎమ్మె ల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఇబ్రహింపట్నం, కోజన్ కోత్తుర్, వేములకుర్తి తదితర గ్రామలలో కోరుట్ల నియెజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్ పల్లి ఏఎంసీ చైర్మన్ కూనగోవర్ధన్ పర్యటించి పరిశీలన జరిపారు. పరిశీలనలు,పరామర్శలతో పాటు పంటకు నష్ట పరిహారం అందించేలా ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

**కౌలు మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**నేమురి ఆశన్న మామిడి కౌలు రైతు**

ఇటీవల కురిసిన అకాల వర్షానికి చేతికొచ్చిన మామిడికాయ రాలి నేలపాలుఅయ్యి తీవ్ర నష్టం జరిగింది. లక్షల విలువ చేసే మామిడికాయ బాగులను రైతుల నుండి గుత్తాకు తీసుకొని వర్షం కారణంగా గాలి బీభత్సానికి తీవ్ర నష్టపోయాం. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకొని పరిహారం అందించాలి.

**పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలి**

**ఆర్ రమేష్ బీజేపీ సీనియర్ నాయకులు**

ఇటీవల అనావృష్టి కారణంగా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామాల్లోవరి,మొక్కజొన్న,సజ్జ,మామిడి, నువ్వు తదితర పంటలు అకాల వర్షానికి నష్టపోయాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 30వేల నష్టపరిహారం అందించాలి.

**క్షేతస్థాయిలో పంట నష్టం పరిశీలించాం**

**ఆకు రాజ్ కుమార్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి**

జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన వరి,సజ్జ,మామిడి, నువ్వు తదితర పంటలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు నేరుగా పంటలను గుర్తించి నష్టపరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగింది.



## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 26 :** ఇటీవల నూతనంగా ఎన్నికైన టీ డబ్ల్యూ జే (ఐ జే యూ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లకు 1992-93 పదవ తరగతి బ్యాచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతో చదువుకున్న మా చిన్ననాటి స్నేహితుడు మెట్పల్లి ప్రెస్ క్లబ్ కి ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సంతోష్, భూమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, బాలరాజు, ఏకాంబర్, మహేష్, వేణు, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** జగిత్యాల పట్టణంలో గల నూతన ట్రాన్స్‌ఫార్మర్ పనుల దృష్ట్యా, చెట్ల కొమ్మల తొలగించడానికి ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఈఈ రాజిరెడ్డి తెలిపారు. మోతే రోడ్డు, మోతే చౌరస్తా, చిలుకవాడ, జంబిగద్దె, అశోక్ నగర్,దేవి శ్రీ గార్డెన్ వెనుక వైపు, బైపాస్ రోడ్ , తహసిల్ చౌరస్తా, గాయత్రి బ్యాంక్ ఏరియా, బుక్కవాడ, మార్కెట్ రోడ్, మోచి బజార్, కస్తూరివాడ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 26 :** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆర్థిక సంవత్సరం 2025-2026 ఇంటి పన్ను ఈనెల 30 తేది లోగా చెల్లించిన వారికి ఇంటి పన్ను పై ఐదు శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశానికి చివర మూడు రోజులు ఉన్నందున వెంటనే చెల్లించి ఐదు శాతం రాయితిని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. మెట్ పల్లి పట్టణ మునిసిపల్ ప్రజలు ఈ 5శాతం రాయితీ ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని పట్టణ ప్రజలను కోరారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 26 :** గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామ వాస్తవ్యులు గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెవుల రవింధర్ తండ్రి చెవుల రాజలింగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శనివారం ఆయన అంత్యక్రియలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ చెవుల రాజలింగయ్య మరణం చాలా బాధకరమని సంతాపం వ్యక్తం చేసి, చెవుల రవీందర్ ను ఓదార్చారు.మాజీ మంత్రి వెంట మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులున్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

**-పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్**
**-జవహర్‌లాల్ స్టేడియం లో...."మాబ్ ఆపరేషన్" మాక్ డ్రిల్ ప్రాక్టిస్**





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) ఏప్రిల్ 26 :** అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు,(144) 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు రామగుండము గోదావరిఖనిలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ గారి ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని 1టౌన్, రామగుండంసర్కిల్ సివిల్ పోలీసులకు లిమాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బంది తో మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.... ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతి భద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ గారు వివరించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జ్ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని సబ్ గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకటేశ్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఒకవైపు సంక్షేమం మరోవైపు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య . జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షెక్ గౌస్ భాయి డైరెక్టర్ సూడిది రాజేందర్ నాయకులు నంది కిషన్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26 :** సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పనులు చేపడుతుందని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సద్దిలక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షెక్ గౌస్ భాయి డైరెక్టర్ సూడిది రాజేందర్ నాయకులు నంది కిషన్‌లు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్. పదిర. రాగట్లపల్లి గ్రామాలలో ఏఐసిసి ,పిసిసి కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు,,,, జై భీమ్,,,, జై సంవిధాన్,,,, కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమ ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డైరెక్టర్లు మెండేశ్రీనివాస్ యాదవ్, శెట్టిపల్లి బాలయ్య,పొన్నాల తిరుపతిరెడ్డి ,గుల్లపెల్లి లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి,నంది కిషన్, రవి గుప్తా గుర్రపు రాములు మీరియాల కార్ చందు గంట బుచ్చా గౌడ్ హరిదాస్నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాములు యాదవ్, కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు వంగ మల్లారెడ్డి,సిర్రం నాగరాజు యాదవ్, గంగన్న యాదవ్, ఉప్పుల రవి, రాజయ్య సతీష్, మానక. పదిర లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు ఎల్లయ్య యాదవ్ మూర్తి వెంకటరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కంచర్ల రాజు, పద్మా రెడ్డి. రాగట్లపల్లి లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్ సిరిపురం రాజు, దాసరి మహేందర్ చేకూటీ నవీన్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటు ధరలో నిత్యవసర సరుకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) ఏప్రిల్ 26 :** ప్రజలకు అందుబాటు ధరలోనే మొత్తం నిత్యవసర సరుకులు ఇతర ఇతర వస్తువులు లభిస్తున్నాయని మోర్ సూపర్ మార్కెట్ తెలంగాణ సర్కిల్ డైరెక్టర్ కరణ్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని మర్కండేయ కాలనీలో 'మోర్ సూపర్ మార్కెట్ నూతనంగా ప్రారంభమైంది. సుమారు 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో 6000కి పైగా నిత్యవసర మరియు ఇతర ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి ఉత్పత్తిపై 5% క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను కంపెనీ అందిస్తోంది అన్నారు. ఈ స్టోర్‌ను తెలంగాణ సర్కిల్ డైరెక్టర్ కరణ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "మోర్ కంపెనీ తెలంగాణాలో 80వ స్టోర్‌ను ప్రారంభించడం గర్వకారణం. దేశవ్యాప్తంగా ఇది 777వ బ్రాంచ్. రాష్ట్రవ్యాప్తంగా యువతకు 1500కి పైగా ఉద్యోగావకాశాలను కల్పించగలిగాం. మా లక్ష్యం ప్రతి పట్టణంలో నాణ్యమైన సేవలతో వినియోగదారులకు చేరువవడమే," అని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సందీప్ పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కొత్తగా ప్రారంభమైన స్టోర్‌ను సందర్శించారు. కంపెనీ ప్రత్యేక ఆఫర్లతో ఈ స్టోర్‌ను ప్రారంభించిందని నిర్వాహకులు తెలిపారు.



## అవార్డులు ప్రధానం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** హైదరాబాద్‌లో దినశరణ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి ఉత్తమ న్యాయవాదులు మరియు మేధావులకు అవార్డులు ప్రదానం చేశారు. డా. వివేక్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం న్యాయవాదులు, మేధావులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ సేవా పురస్కారాలను అందుకున్న ప్రతిభావంతులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ వేడుకలో వివిధ రంగాల ప్రముఖులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దినశరణ్య సంస్థను డా. వివేక్ వెంకటస్వామి ప్రశంసించారు.

## ఘనంగా భక్త ఆంజనేయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26 :** కిషన్ దాస్ పేట భక్త ఆంజనేయ స్వామి ఆలయ 15 వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు గొంగళ్ల ఉమశంకర్ సారద్యం లో వివిధ పూజ కార్యక్రమాలు జరిగాయి. దాతలు ఆలయ కమిటీ సహకారం తో భక్తులకు అన్నా దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విరాళాలు అందించిన దాతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరిచి సన్మానం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామిని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## పల్నాడు మేజిక్ ఫెస్టివల్‌కు తరలివెళ్ళిన ఖని మెజీషియన్లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నర్సారావు పేటలో ఆదివారం జరగనున్న పల్నాడు మేజిక్ ఫెస్టివల్-2025 కు ఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ రాజా, మేజిక్ హరి, హాస్య కళాకారులు చంద్రపాల్ శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఇంద్రజాలికులు మేజిక్ రాజా మాట్లాడుతూ ఈ ఫెస్టివల్ లో డీలర్ డెమోలు, లెక్చర్ కమ్ డెమానిస్ట్రేషన్, జూనియర్, సీనియర్ మెజీషియన్స్ కాంపిటీషన్, స్ట్రీట్ మేజిక్, గాలా షోలు, డీలర్స్ స్టాల్స్ ఉంటాయని తెలిపారు.

# త్రాగునీరు పూర్తిస్థాయిలో అందించాలి

**-జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** గ్రామాల్లో త్రాగునీటి అద్దాలు లేకుండా ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించాలని పెదవి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. శనివారం రోజున అంతర్గాం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశమునకు జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లి వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శుల చే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విరగొచ్చే మాట్లాడుతూ మండలంలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి రాకుండా చర్యలు గైకోనలని, కేవలం నీటి ఎద్దడి నివారణ చర్యల కొరకై జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ప్రతి మండలానికి రూ. 100,000/- మంజూరి చేసినారు అని పేర్కొన్నారు. కావున పైప్ లైన్ లీకేజీలు ఏర్పడిన చొ వెంటనే మరమ్మత్తులు చేయించాలని, ఎక్కడైనా అనుకోకుండా నీటి ఎద్దడి ఏర్పడితే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా కు సిద్దంగా ఉండాలని ఆదేశించినారు. తదుపరి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను చరవాణి ద్వారా సంప్రదించి వెంటనే ఫీజ్ చెల్లించేలా చర్యలు గైకొనాలని తెలిపినారు. వేసవి కాలం ఎండా తీవ్రత దృష్ట్యా గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు కార్మికుల ద్వారా ఉదయం 6 గం. నుండి 11 గం. వరకు మరియు సాయంత్రం 5 గం నుండి 7 గం వరకు జరిగేల చూడాలని మరియు ఉపాది హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ పంపిణి చేసి వడ దెబ్బ తగలకుండా అవగాహనా కల్పించాలని కోరినారు. ఇట్టి విషయంలో నిర్లక్ష్య వైఖరి అవలంబించినచో తగు చర్యలు గైకోనబడునని ఆదేశించినారు. ఇట్టి సమావేశమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, %డ% మండల పంచాయతీ అధికారి, బి వేణు మాధవ్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యల పరిష్కారం

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**




**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 26 :** తెలంగాణ ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూసమస్యలు పరిష్కారం అవుతాయని జగిత్యాల జిలా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు భూ భారతి చట్టంలో పెండింగ్లో ఉన్న సాదా బైనామ మోటివేషన్ రిజిస్ట్రేషన్ విరాసత్ వివిధ రకాల పెండింగ్ పనుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. రైతులు తమ భూములను ఆన్లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. భూ భారతి ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలను పవర్పాయింట్ ప్రొజెక్టర్ తో అవగాహన కల్పించారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ వీర్ సింగ్, ఏఎంసి చైర్పర్సన్ అంతడుపుల పుష్పలత, నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, ఏఓ లావణ్య, ఎంపిడివో శశిధర్ రెడ్డి, ప్రజాప్రతి నిధులు నల్ల బాపురెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలుశిక్ష ,జరిమానాతదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయో వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళను ,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు.విచారణల్లో పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన నల్లరాజిరెడ్డి, గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఈర్తి రాయమల్లు, ,జగిత్యాల పట్టణం లో వాణి నగర్ కు పల్లికొండ లక్ష్మి, గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ గ్రామానికి చెందిన గుండేటి రాజేశ్వరి ల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదు దారుల, కొడుకుల,కోడళ్ల,కూతుర్ల వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలు పరిశీలించారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలుశిక్షతో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ ఆర్డీవో ఆదేశించారు.ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వ నాథం, నక్క ఇంద్రయ్య, చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ,ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య, తదితరులున్నారు.

# కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 26 :**

జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్లో జగిత్యాల పట్టణం, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 93 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులు, 87 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డివో మధుసూదన్, తహసీల్దార్లు శ్రీనివాస్, రామ్మోహన్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి సభకు తరలిరండి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్,ఏప్రిల్ 26 :** హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి వద్ద ఆదివారం నిర్వహించనున్న సభకు మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ప్రతీ గ్రామానికి బస్సులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భోజనం, నీటి వసతి ఉంటుందని చెప్పారు. ఎండలు ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తున్నమన్నారు. ప్రతీ గ్రామం నుండి పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. పోలాల కోతలను సైతం వాయిదా వేసుకుంటున్నారని చెప్పారు. కార్యకర్తలను ఇంటి నుండి తీసుకెళ్ళి తిరిగి ఇంటికి భద్రంగా తీసుకొచ్చే బాధ్యతను గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు చూసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయిబాలకిషన్ ఇప్పటికే అన్ని గ్రామాల నాయకులకు దిశా నిర్దేశనం చేశారని, తాము కూడా సమయానికి సభకు చేరుకునేలా ప్లానింగ్ చేస్తున్నామన్నారు. ప్రతీ గ్రామంలో పొద్దున నుండే ఫాలోఅప్ చేసి సభకు పెద్ద సంఖ్యలో శ్రేణులను తరలిస్తామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ లబ్దిదారులకు పంపిణీ చేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ ఎల్.రమణకు లబ్దిదారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దావ సురేష్, మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** జగిత్యాల పట్టణంలోని టిఆర్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు కోటగిరి సుమన్ తల్లికి ఇటీవలే కంటి శస్త్రచికిత్స జరుగగా శనివారం ఎమ్మెల్సీ ఎల్.రమణ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వాయకులు మైల రాజు, వెంకటేష్, రజియా, నజీమా తదితరులున్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.కమాన్ పూర్ మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడు కుక్క రవి అత్తమ్మ గోదావరిఖనిలో కాశి పేట రాజమ్మ మరణించాగా వారి కుటుంబ సభ్యులు కాశి పేట ధర్మేందర్ గోపాల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ సీనియర్ నాయకులు మల్యాల మల్లేష్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్క రవి మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో చిగురించిన ఆశలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** రామగుండంలో ఎయిర్ పోర్ట్ నిర్మించాలని స్థల సేకరణ పై రి సర్వే చేయాలని గత పది రోజుల క్రితం కేంద్ర పౌర విమానయానా శాఖ మంత్రి కి వినతి పత్రాన్ని పెదవిలి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అందజేశారు.వెంటనే స్పందించిన ఎయిర్ ఫోర్స్ అథారిటీ శు క్రవారం ఎయిర్పోర్ట్ భూములను పరిశీలించారు.పెద్దపల్లి జిల్లాలో ఎయిర్ పోర్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే యోచనలో ఎయిర్ ఫోర్స్ అథారిటీ ఉన్నట్లు సమాచారం.రీ సర్వే ఆశలతో రెండు దశాబ్దాల కల నెరవేరబోతుంది. ఫలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాటం తో ఎయిర్ పోర్టు కానుంది. అంతర్గాం మండల కేంద్రంలోని టెక్స్టైల్




భూములను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అథారిటీ ఉన్నతాధికారులు పర్యటించి పరిశీలించారు.ఎయిర్పోర్ట్ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు.గతంలో సమర్పించిన భూ రికార్డుల ఆధారంగా ఆ స్థలాన్ని పరిశీలించారు.సమీపంలోని రైల్వే ట్రాక్ రాజీవ్ రోడ్డు కనెక్టివిటీ ఇరువైపులా పట్టణాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు.అక్కడి నుండి బసంత్ నగర్ ఎయిర్పోర్ట్ భూములు పరిశీలించారు. ఎయిర్పోర్ట్ నిర్మాణం ఎంతో అవసరం కాగా అంతర్గాం,బసంత్ నగర్ కేంద్రాల్లో దానిని ఎక్కడ నిర్మిస్తారనే ల్యాండ్ మార్క్ వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఏఏఐ అధికారులు తీసుకు వెళ్తామన్నారు.అతి త్వరలో ప్రతిపాదిత స్థలాన్ని గుర్తించి ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు దిశగా అడుగులు వేయను న్నట్లు సమాచారం. రామగుండం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ చేస్తే ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు జగిత్యాల జిల్లా వాసులకు సేవలు అందుబాటు లోకి రానున్నాయి. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడం తో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులకు రవాణా సౌకర్యం మెరుగు పడనుంది.భూములను పరిశీలించిన వారిలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అథారిటీ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ల్యాండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ ఉన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం

**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి ఆర్ ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయహర్షతో మరియు అదనపు కలెక్టర్ డి.వేణు తో పలు శాఖల అధికారులతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు,ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్లు బేసిమెంట్ పూర్తి చేసుకున్న నిమ్మన పల్లి గ్రామానికి చెందిన లబ్ధి దారుడు తూముల శ్రీనివాస్ కు ప్రభుత్వం విడుదల చేసిన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ధి దారునీకి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల , ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద ఏకకాలంలో 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారమే 600 పిట్లకు లోబడి నిర్మించుకున్న వారిని 4 విడతలుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని,600 పిట్లకు ఎక్కువగా నిర్మాణం చేపట్టినాచో ప్రభుత్వం ఇలాంటి నిధులు విడుదల చేయదని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు.రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజయ్య,రైతులు, ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు మరియు వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 26 :** పహాల్గం లో ఇటీవల జరిగిన ఉగ్ర దాడి కి నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రాత్రి ముస్లింకమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు .ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు మండల ముస్లిం కమిటీ, యువజన కమిటీ ఆధ్వర్యంలో పహాల్గం లో జరిగిన ఘటనకు నిరసనగా శనివారం రాత్రి కొవ్వొత్తులతో చేపట్టారు.ఈ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు నినాదించారు .జై భారత్.. పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ ముస్లిం లు క్యాండిల్స్ చేత పట్టుకొని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ఈ ర్యాలీలో ముస్లిం కమిటీ సదర్ జహంగీర్, అయూబ్ ప్రతినిధులు షేక్ గౌస్ బాయ్, సాహెబ్ చాంద్




పాషా, జబ్బర్, హసన్ బాయ్,హైమద్ , లాల్ బాయ్ , షాదుల్లా బాయ్, సమద్, జర్నలిస్ట్ షరీఫ్, ముస్లిం కమిటీకి చెందిన 150 మంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని)ఏప్రిల్ 26 :** పెద్దపెల్లి పార్లమెంట్ లోని మంథని నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ కీ సిద్దంగా ఉన్నాయని పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరా చారి తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అద్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పంపిణీ లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కాళేశ్వరం లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షురాలు పోటు సుశీల తో కలిసి క్రియాశీల సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అందె భాస్కరాచారి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ లో సైతం తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ప్రభూత్వం ఏర్పడుతుందని అన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్లో ఉగ్రవాదులు దాడిచేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు ఈ దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దేశం సుస్థిరంగా ముందుకెళ్లే సమయంలో అస్థిర పరిస్థితులు సృష్టించాలని దాడులకు తెగబడ్డారు. దీన్ని ప్రతి భారతీయుడు ఖండించాలి అని ఆయన పిలుపునిచ్చారు.

## రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి)ఏప్రిల్ 26 :** రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మన జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని,ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్య అవకాశం ఉందని తెలిపారు.ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.ఏప్రిల్ 28 నుంచి ఏప్రిల్ 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నవోదయ అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో వడ గాల్పులు వీచే అవకాశం,రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని,ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## వెల్గటూర్‌లో బంధు ప్రశాంతం



**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 26 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రములో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం పహల్గామ్ లో టూరిస్టు లపై ఉగ్రమూకల దాడికి నిరసనగా చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది.వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించారు.కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలోనీ పహెల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్రముష్క రుల దాడిలో మరణించిన హిందూ టూరిస్ట్ ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్తించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పహెల్గామ్ ఉగ్రదాడిని ముక్త కంఠంతో
# ఖండించిన ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ

**-ఉగ్ర దాడులను నియంత్రించలేకపోతున్న కేంద్ర ప్రభుత్వం గద్దె దిగాలి**
**-ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ డిమాండ్**




**చురకలు విలేకరి,కరీంనగర్ ఏప్రిల్ 26 :** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహేల్గంలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ కరీంనగర్ జిల్లా ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన కొవ్వొత్తులతో మృతులకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్ర దాడులను నియంత్రించలేక పోతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి బాధ్యత వహిస్తూ దేశ ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి, కేంద్ర రక్షణ శాఖ మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పహెల్గామ్ ఉగ్రదాడి దేశంలో ఎక్కడా.. ఎలాంటి సంఘటన జరిగినా, ఎలాంటి ఎన్నికలు వచ్చినా కేవలం కాశ్మీరే ఎందుకు టార్గెట్ అవుతుందని, ఉగ్ర భూతానికి కాశ్మీర్ ప్రజలతో పాటూ, దేశ సైనికులు ఎందుకు టార్గెట్ అవుతున్నారని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి దాడులు ఇంకా జరగకముందే కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లో పటిష్టమైన మిలటరీ వ్యవస్థను ఏర్పాటు చేసినప్ప టికీ, ఉగ్ర దాడులను ఎందుకు పసిగట్టలేకపోతున్నారని, నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇది కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని విమర్శించారు. పహిల్గాం ఉగ్రదాడికి బలయినటువంటి వారందరి కుటుం బాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపు తున్నట్లు ప్రకటించారు.గాయపడిన క్షతగాత్రులు అందరూ త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిఘా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మతపరమైన విభజన రాజకీయాలకు బిజెపి నాయకులు ఇకనైనా చెల్లి పలకాలని దేశ వ్యాప్తంగా ఉగ్రదాడిని ఖండిస్తూ యావత్తు ముస్లింలు రోడ్డెక్కి ఉగ్రవాదుల కు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతూ పిడికిలి బిగించి బలమెత్తుతున్నారని చెప్పారు ఇక పాకిస్తాన్ ముర్దాబాద్.. హిందుస్థాన్ జిందాబాద్.. హిందూ.. ముస్లిం భాయి.. భాయి, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటూ యావత్తు ముస్లింలు తెలంగాణ చౌక్ వేదికగా గర్జిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫసియుద్దీన్, ముఫ్తి యునుస్ ఖస్మి, హాఫీజ్ రిజ్వాన్,జమాతే ఇస్లామి హింద్ నాయకులు మహమ్మద్ ఖైరుద్దీన్, సోహెబ్ అహ్మద్ ఖాన్, మౌలానా అలీముద్దీన్ నిజామి, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, మునీబుద్దీన్, హాఫీజుల్లా, ఖాదీమానే మిల్లత్ కార్యదర్శి సమద్ నవాబ్, అసిమ్, అదిల్ పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-శ్రీనిధి అనేది పేద మహిళల పెన్నిధి**
**-ఇందిరమ్మ ఇండ్లలో అవినీతిని సహించేది లేదు**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.60లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్,ట్రాలీలను అలాగే 3.75 లక్షల రూపాయలతో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘానికి అందించిన ఆటోను శనివారం రోజున స్థానిక నాయకులతో,అధికారులతో మరియు మహిళలతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు విజయరమణ రావు ప్రారంభించారు.అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన స్కూల్ డ్రెస్ ల మేకింగ్ ను సెంటర్ను గౌరవ ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా సంవత్సరానికి రెండు చీరలను మహిళలకు అందించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు ఉపయోగించడానికి వీలు లేకుండా ఇచ్చారని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా సుల్తానాబాద్ మండల మహిళా సమైక్యకు ఒక బస్సు ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరి ఇచ్చిందన్నారు.ఈ బస్సును ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం పొందడం జరుగుతుందని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులకు గత ప్రభుత్వం రద్దు చేసిన బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించనున్నట్టు చెప్పారు. పేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి అవినీతికి పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. త్వరలోనే గట్టేపెల్లి నుండి సుల్తానాబాద్ కు కొత్త పైప్ లైన్ మరియు పట్టణంలో మంచినీటి ట్యాంకులను నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు,సాయిరి మహేందర్, దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్ మరియు అధికారులు,మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి : సింహచలం జగన్



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 26 :** నేడు వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎండపల్లి మండల అధ్యక్షులు సింహచలం జగన్ పిలుపునిచ్చారు. కేసీఆర్ ఆధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఏండ్ల కళ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాధించుకుని, సాధించుకున్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి హోదాలో చేపట్టిన ప్రగతి, అభివృద్ధిని వివరిస్తూ, 25 ఏండ్ల బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో సాధించిన అనేక విజయాలను తెలంగాణ ప్రజానీకానికి గుర్తు చేస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా తరలివెళ్ళి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసి ఆధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సర్కార్ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యి ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ నాయకత్వం వైపు చూస్తున్నారని ఇందుకు నిదర్శనంగా తెలంగాణ నలుమూలల లక్షలాదిగా ప్రజలు సభకు తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందుకు అనుగుణంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో సిద్ధమై ఉన్నారని, ఊరురా జెండా గద్దెలకు గులాభీ రంగులతో అలకరించుకుని, గోడ పత్రికలు, రాతలతో గులాభీ పండగ వాతావరణం నెలకొందని అన్నారు. రానున్నది కేసీఆర్ సర్కార్ అని ఇందుకు నిదర్శనంగా రజతోత్సవ సభ జరుగనునందని జగన్ పేర్కొన్నారు.

## ఎలాంటి అవకతవకలు తావులేకుండా
# ధాన్యం కొనుగోళ్లు జరుపాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 26 :** ఎలాంటి అవకతవకలు తావులేకుండా ధాన్యం కొనుగోళ్లు జరుపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలని సూచించారు. ట్యాబ్ ద్వారా డేటా ఎంట్రీ, లారీ ట్రక్ సెట్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు తరలించే లారీలు, వచ్చిన ధాన్యం బస్తాల సంఖ్య తదితర వివరాలు సరిగ్గా నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సదుపాయం మరియు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని)ఏప్రిల్ 26 :** పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల వారు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న హెచ్చరించారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్ లో గల శ్రీ మమత హాస్పిటల్ యందు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో అల్ట్రాసోమ్ స్కాన్ మెషిన్ , డాక్టర్ ఆర్ జె స్వాతి గైనకాలజిస్ట్ చాంబర్లో గుర్తించడం జరిగినది. ఈ ఇస్కానింగ్ మిషన్ కు పి. సి .పి. ఎన్.డి.టి. యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ లేదు. మొదట స్కానింగ్ మిషన్ లేదని ఆసుపత్రి సిబ్బంది బుకాయించారు. చూపించు మనగా బాత్రూములు ఇతరత్రా రూములు చూపించారు చివరికి గైనకాలజీ డాక్టర్ ఛాంబర్ లో స్కానింగ్ మిషన్ గుర్తించడం జరిగినది. కావున స్థానిక ఎమ్మార్వో సిబ్బంది మరియు స్థానిక పోలీస్ శాఖ ద్వారా సంయుక్తంగా పరిశీలించడం జరిగింది.దీన్ని రిజిస్ట్రేషన్ లేకుండా చట్ట విరుద్ధంగా 2023 సంవత్సరం నుండి నడుపుచున్నట్టుగా గుర్తించడం జరిగినది. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ చేయడం లేదా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం పి.సి.పి.ఎన్ డి.టి. యాక్టును ఉల్లంఘించడం కావున చట్ట ప్రకారం ఈ స్కానింగ్ మిషను సీజ్ చేసి సంబంధిత ఆసుపత్రి పై కేసు నమోదు చేయడం జరిగింది.